క్లుప్తంగా

మంత్రి దృష్టికి గిరిజన సమస్యలు



గిరిజనులతో మాట్లాడుతున్న మంత్రి నాదేండ్ల మనోహర్

హుకుంపేట: ఏజెన్సీ పర్యటనలో భాగంగా మండలంలోని కొట్నాపల్లి గ్రామాన్ని రాష్ట్ర పౌర సరఫరా శాఖ మంత్రి నాదేండ్ల మనోహర్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని, జీవో నెంబర్-3 పునరుద్ధరించాలని కోరుతూ స్థానికులు ఆయనకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. స్థానిక సచివాలయ సేవలపై ఆరా తీశారు. ఆయన వెంట తహసీల్దార్ విజయ కుమార్, డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మణ్‌రావు, వెలుగు ఏపీఎం అచ్చయమ్మ పాల్గొన్నారు.

క్రీడా సంబరాల పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ట్రస్ట్ చైర్మన్ జమాల్‌ఖాన్

చింతూరు: స్థానిక జమాల్‌ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 12 నుంచి చింతూరులో అంతర్రాష్ట్ర క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్టు ట్రస్ట్ చైర్మన్ జమాల్‌ఖాన్ తెలిపారు. దీనికి సంబంధించి చింతూరులో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రికెట్, ఫుట్‌బాల్, వాలీబాల్, విలువిద్య తదితర పోటీలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ పోటీల్లో ఆంధ్రా, ఛత్తీస్‌గఢ్, ఒడిశాలకు చెందిన క్రీడాకారులు పాల్గొంటారని చెప్పారు. యువతలో క్రీడా స్ఫూర్తిని నింపేందుకు ఇలాంటి పోటీలు ఎంతగానో దోహద పడతాయన్నారు. క్రీడాకారులు గణేష్, ప్రదీప్, షాహిద్ పాల్గొన్నారు.

విద్యతోనే అభివృద్ధి సాధ్యం



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ భరత్ కుమార్ నాయక్

అరకులోయటౌన్: విద్యతోనే అభివృద్ధి సాధ్యమని, ప్రతి ఒక్కరూ చదువుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ భరత్‌కుమార్ నాయక్ చెప్పారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బాలికా విద్య ఆవశ్యకతపై ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కమిషనర్ ఆఫ్ కాలేజ్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలు తప్పనిసరిగా చదువుకోవాలని, దీంతో ఆర్థిక ఆసరా కలుగుతుందన్నారు. ఎన్ఎస్ఎస్ పీవోలు విజయలక్ష్మి, అనిత కుమారి మాట్లాడుతూ బాలికలు ఉన్నత చదువులు అభ్యసించి, మంచి పేరు, ప్రఖ్యాతలు పొందాలని ఆకాంక్షించారు. అనంతరం కళాశాల ప్రిన్స్‌పాళ్లు కె.భరత్ కుమార్ నాయక్, పట్టాసి చలపతిరావు తదితరులు డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అధ్యాపకులు కొండబాబు, సుందరీరాణి, లచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలతో అనర్థాలు



అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన అవగాహన సదస్సులో విద్యార్థులు

వై.రామవరం: మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ కె.కనకప్రసన్న శుక్రవారం బాల్య వివాహాల అనర్థాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మట్లాడుతూ బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరమన్నారు. బాల్య వివాహాల వల్ల పుట్టే చిన్నారుల ఆరోగ్యం దెబ్బతింటుందన్నారు. అనంతరం గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఐసీడీఎస్, వెలుగు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.



జి.మాడుగులలో అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సర్పంచ్ రాంబాబు తదితరులు



ముంచంగిపుట్టులో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వివిధ సంఘాల నేతలు



చిలకలగెడ్డలో అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీపీ నీలవేణి, జెడ్పీటీసీ గంగరాజు తదితరులు



అరకులోయలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



అరకులోయలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ రోషిణి, నాయకులు



జీకే వీధిలో అంబేడ్కర్ చిత్రపటంవద్ద నివాళి అర్పిస్తున్న ఎంపీపీ కుమారి తదితరులు





అరకులోయ, వై.రామవరంలో అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళులర్పిస్తున్న ప్రిన్స్‌పాళ్లు భరత్ కుమార్ నాయక్, చలపతిరావు, శ్రీపాద రామకృష్ణ , అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు



చింతపల్లిలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న జెడ్పీటీసీ బాలయ్య , ఎంపీడీవో శ్రీనివాస్ తదితరులు

బడుగుల ఆశాజ్యోతి అంబేడ్కర్

- రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి
- వాడవాడలా వర్ధంతి కార్యక్రమాలు

అరకులోయటౌన్: రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్ధంతిని జిల్లా వ్యాప్తంగా శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా అంబేడ్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రిన్సిపాళ్లు, హెచ్‌ఎంలు తదితర ప్రముఖులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ రచించిన రాజ్యాంగం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన ఎంతో పాటుపడ్డారన్నారు. బడుగుల ఆశాజ్యోతిగా నిలిచారని స్పష్టం చేశారు. అంబేడ్కర్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు. సమానత్వానికి ప్రతీకగా, సమాజ మార్గదర్శిగా నిలిచిన వ్యక్తి డాక్టర్ అంబేడ్కర్ అని కొనియాడారు. పలుచోట్ల సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అరకులోయలో జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు శెట్టి రోషిణి, వైఎస్సార్‌సీపీ నేతలు పాంగి చిన్నారావు, అశోక్, వైస్ ఎంపీపీ కిల్లో రామన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజారమేష్, మండల పార్టీ అధ్యక్షుడు లొక్కోయి లక్ష్మణ్ కుమార్, సర్పంచ్‌లు పెట్టెలి సుస్మిత, రాధిక, బుటికి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు నర్సింగరావు, నాయకులు విజయ్ కుమార్, పి.విజయ్‌కుమార్, పూర్ణ, ఎంటీఆర్ సాంబయ్య, వార్డు సభ్యుడు శివ పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వామి, ఎస్సీ సంఘం నాయకుడు రత్నరాజు తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి(అరకులోయటౌన్): చిలకలగెడ్డలో జరిగిన కార్యక్రమంలో నరాజీ మధుబాబు ఏర్పాటుచేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని ఎంపీపీ శెట్టి నీలవేణి తదితరులు ఆవిష్కరించారు. ఎంపీడీవో కుమార్, జెడ్పీటీసీ దీసరి గంగరాజు, ఎంపీటీసీ మితుల, సర్పంచ్ అప్పారావు, నేతలు గోవిందరావు, హెచ్‌ఎం సీమోన్ తదితరులు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: మండలంలోని జరిగిన కార్యక్రమంలో బీఎస్పీ మండల అధ్యక్షుడు మాధవరావు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

జి.మాడుగుల: మండలంలోని జరిగిన వేడుకలో సర్పంచ్ కిముడు రాంబాబు, పంచాయతీ కార్యదర్శి రవి తదితరులు పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి: మండలంలోని జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ బోయినకుమారి, సర్పంచ్ కాసులమ్మ, ఎంపీటీసీ సరస్వతి, జేఈజ్యోతిబాబు తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి: మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య పడాల్, కో–ఆప్షన్ సభ్యుడు నాజర్‌వల్లి తదితరులు పాల్గొన్నారు.

సీలేరు: సీలేరులో జరిగిన వేడుకలో ఏడీఈ దుర్గా శ్రీనివాసరావు, ఎస్ఈ , ఏఈ సురేష్ పాల్గొన్నారు.

చింతూరు: మండలంలోని జరిగిన కార్యక్రమంలో చదలవాడ కృపాకుమార్, వార్డెన్ తాతాజీ, ప్రిన్సిపాల్ డాక్టర్ రత్నమాణిక్యం, నాయకులు సురేష్, శ్రీనివాసరావు, లక్ష్మణ్, జానీ పాల్గొన్నారు.

కూనవరం: మండలంలోని జరిగిన కార్యక్రమంలో అంబేడ్కర్ యువజన సంఘం నాయకులు కిషోర్, బాబూరావు, నాగసాయి, మహేశ్, వినయ్. శ్రీను, రాజా, వెంకన్న, గణేశ్, రాంబాబు, వెంకటేష్, రామచంద్రం, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

వై.రామవరం: పి.యర్రగొండలో జరిగిన వేడుకలో ప్రిన్సిపాల్ శ్రీపాద రామకృష్ణ, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

అడ్డతీగల: మండలంలోని జరిగిన కార్యక్రమంలో ఏపీసీసీ కార్యదర్శి సత్తిబాబు, ఆదివాసీ గిరిజన చైతన్య సంఘం అధ్యక్షుడు లచ్చిరెడ్డి, జైభీమ్ సేవా సంఘం అధ్యక్షుడు శామ్యూల్ పాల్గొన్నారు.

మారేడుమిల్లి: మారేడుమిల్లిలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ కొండ జాకోబ్, వైస్ ఎంపీపీ లక్కొండ రవికుమార్, అఖిలపక్ష నాయకులు సత్యనారాయణరెడ్డి, అనిల్‌ప్రసాద్, అనుదీప్, సువర్ణ, కర్ణకుమార్, సుబ్బారెడ్డి, గంగరాజు, బ్రహ్మజీ తదితరులు పాల్గొన్నారు

రాజవొమ్మంగి: మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బుజ్జిబాబు, నాయకులు నూకరాజు, అనంతరావు, జీవరత్నం, సత్తిబాబు, ఎంపీటీసీ సభ్యుడు గొల్లపూడి పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.



అడ్డతీగలలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు





రాజవొమ్మంగి, మారేడుమిల్లిలో అంబేడ్కర్ విగ్రహాల వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



కాచవరంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



చింతూర లో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

పరిసరాల పరిశుభ్రత తప్పనిసరి



చింతపల్లిలో శ్రమదానం పనుల్లో ఎంపీడీవో శ్రీనివాసరావు, సిబ్బంది



వై.రామవరంలో పరిసరాలను పరిశుభ్రం చేస్తున్న సిబ్బంది

చింతపల్లి: పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం సొంతం అవుతుందని ఎంపీడీవో శ్రీనివాసరావు అన్నారు. ఫ్రైడే- డ్రైడే సందర్భంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో సిబ్బంది శ్రమదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు,వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వై.రామవరం: స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఫ్రైడే- డ్రైడే పురస్కరించుకుని మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలోని గ్రామాల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. వై.రామవరంలో సచివాలయ, వైద్య ఆరోగ్య సిబ్బంది శ్రమదానం చేసి, ప్రభుత్వ కార్యాలయాలు, ఆస్పత్రి పరిసరాలను పరిశుభ్రం చేశారు.

‘హైందవ శంఖారావం’ విజయవంతం చేయండి



కె.కోడాపల్లిలో మాట్లాడుతున్న మత్స్యరాజు

జి.మాడుగుల: మండలంలోని కె.కోడాపల్లిలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా పరియోజన ప్రముఖ్ మత్స్యరాస మత్స్యరాజు మాట్లాడుతూ దేవాలయాల పరిరక్షణ నేపథ్యంలో జనవరి 5 విజయవాడలో నిర్వహించనున్న హైందవ శంఖారావం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మ పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. నాయకులు వరహాలమ్మ, లక్ష్మణరావు, చిన్నబాలన్న, కామేశ్వరరావు, సింహాచలం, సన్నిబాబు, రఘు రామచారి, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఐక్య క్రిస్మస్ వేడుకలు



గూడలో దైవ సేవకులకు రగ్గులు పంపిణీ చేస్తున్న మాజీ ఎంపీపీ రవిప్రసాద్



అనంతగిరిలో మాట్లాడుతున్న ఎంపీపీ నీలవేణి, తదితరులు

హుకుంపేట: మండలంలోని గూడ గ్రామంలో పాస్టర్స్ పెలోషిప్ అధ్యక్షుడు పాస్టర్ వి.మోజేష్ ఆధ్వర్యంలో ఐక్య క్రిస్మస్ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, కేక్ కట్ చేశారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీపీ బత్తిరి రవి ప్రసాద్ చేతుల మీదుగా 150 మంది పాస్టర్లకు రగ్గులు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతు క్రీస్తు బోధనలు మానవాళికి ఆదర్శనీయమన్నారు. క్రీస్తు మార్గాన్ని అనుసరించాలని కోరారు. దైవసేవకులు ప్రేమ్‌కుమార్, సుధాకర్, జేమ్స్, శంకర్ రావు, డేవిడ్, మోహన్‌రావు, వైకుంఠం తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి(అరకులోయటౌన్): మండలంలోని వాలసీ పంచాయతీ మర్ధగుడ, జెండా గరువు గ్రామాల్లో ఐక్య క్రిస్మస్ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఏజెన్సీ ఆదరణ ఫెలోషిప్, ఏజెన్సీ గాస్పల్ బ్యాండ్ ఫెలోషిప్‌ల ఆధ్వర్యంలో రెండు గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో ఎంపీపీ శెట్టి నీలవేణి, జెడ్పీటీసీ సభ్యుడు దీసరి గంగరాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు క్రీస్తు మార్గం ఆచరణీయమన్నారు. ఏసుక్రీస్తు బోధనలను అనుసరించాలని కోరారు. గ్రేస్ ఆఫ్ గాడ్ మినిస్ట్రీస్ పాస్టర్ పి.విజయ్‌కుమార్ క్రీస్తు సందేశాన్ని అందించారు. నీలయ్య, డేవిడ్‌పాల్, ఫీటర్, సురేష్, సుబ్లోన్, విజయ్‌కుమార్, శ్రీరామ్మూర్తి, సర్పంచ్ సన్యాసిరావు, సిపిఎం ప్రధాన కార్యదర్శి నాగులు తదితరులు పాల్గొన్నారు.

గురుకుల టీచర్లపై నిర్లక్ష్యం వీడాలి



మాట్లాడుతున్న సీపీఎం మండల కార్యదర్శి వెంకట్

చింతూరు: గురుకుల టీచర్ల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలని సీపీఎం మండల కార్యదర్శి పల్లపు వెంకట్ డిమాండ్ చేశారు. చింతూరులో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గురుకుల పాఠశాల, కళాశాలల్లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ టీచర్ల న్యాయపరమైన సమస్యల పరిష్కారం కోసం గత 20 రోజులుగా సమ్మె చేస్తున్నారని, దీని ప్రభావం విద్యార్థుల చదువుపై పడుతుందన్నారు. టీచర్ల సమస్యలు పరిష్కరించి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని, సమ్మె చేస్తున్న సిబ్బందికి షోకాజ్ నోటీసులిచ్చి బెదిరించడం సరైందికాదన్నారు. నేతలు సురేష్, శ్రీనివాస్, లక్ష్మణ్, రమేష్, దిలీప్, సుబ్బారావు పాల్గొన్నారు.

ఎటపాక: గురుకుల పాఠశాలల్లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉపాధ్యాయులు, అధ్యాపకుల న్యాయపరమైన డిమాండ్లు పరిష్కరించాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను అన్నారు. ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ గిరిజన విద్యా సంస్థల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉందని, ఉద్యోగుల డిమాండ్లు పరిష్కరించకపోతే ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

250 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు



విద్యార్థినులను పరీక్షిస్తున్న వైద్య సిబ్బంది

డుంబ్రిగుడ: మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో శుక్రవారం విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి పి.రాంబాబు ఆదేశాల మేరకు వైద్య సిబ్బంది పాఠశాలలో సుమారు 250 మంది వైద్య పరీక్షలు చేశారు. రక్తహీనత తక్కువగా వారికి మందులు పంపిణీ చేశారు. ఎం.ఎల్.హెచ్.పీ శిరీష విద్యార్థినులకు రక్తహీనత సమస్య లేకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. హెల్త్ అసిస్టెంట్ శెట్టి స్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి



బోరు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు బాలయ్య పడాల్

చింతపల్లి: మండలంలోని రౌరింతాడలో బోరు నిర్మాణ పనులను జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్యపడాల్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పరిషత్ నిధులతో మండలంలోని 15 బోర్లు మంజూరైనట్టు చెప్పారు. ఇందులో భాగంగా రౌరింతాడ గ్రామంలో బోరు ఏర్పాటుచేయనున్నట్టు తెలిపారు. త్వరలో పనులు పూర్తి చేస్తామన్నారు. గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. సర్పంచ్ పాంగి లక్ష్మి, ఎంపీటీసీ జర్తా రూతు, మాజీ సర్పంగ్ రామకృష్ణ. నాయకుడు పాంగి గుణబాబు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో రోడ్డు పనులు ప్రారంభం



డి.చింతలవీధిలో రోడ్డు పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ పూర్ణిమ




వంచులలో రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ బోయినకుమారి, సర్పంచ్ కాసులమ్మ

హుకుంపేట: మండలంలోని డి.చింతలవీధిలో మండల పరిషత్ నిధులు రూ.2లక్షలతో నిర్మించనున్న రోడ్డు పనులను సర్పంచ్ సమిడ వెంకటపూర్ణిమ తదితరులు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్టు తెలిపారు. వార్డు సభ్యులు బాలన్న, వైఎస్సార్‌సీపీ నాయకుడు సూరిబాబు, గ్రామస్తులు విశ్వనాథం, రామయ్య, రాజుబాబు తదితరులు పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి: మండలంలోని వంచుల గ్రామంలో సీసీ రోడ్డు పనులను ఎంపీపీ బోయినకుమారి శుక్రవారం ప్రారంభించారు. సర్పంచ్ కాసులమ్మ, ఎంపీటీసీ సరస్వతి, జేఈ జ్యోతిబాబు తదితరులు పాల్గొన్నారు.

10న పోలవరం నిర్వాసితుల సదస్సు




చింతూరులో ప్రచారం చేస్తున్న సీపీఐ నాయకులు

చింతూరు: ఏలూరు జిల్లా వేలేరుపాడులో ఈనెల 10న జరిగే పోలవరం నిర్వాసితుల సదస్సును విజయవంతం చేయాలని సీపీఐ నాయకులు శుక్రవారం మండలంలోని చట్టి, వీరాపురం, చింతూరులో ప్రచారం నిర్వహించి, కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సదస్సుకు పోలవరం నిర్వాసితుల మండలాలకు చెందిన ప్రజలంతా అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. నాయకులు ఎస్‌కె రంజాన్, మండల కన్వీనర్ మురళి పాల్గొన్నారు.

పేరెంట్- టీచర్ సమావేశానికి ముమ్మర ఏర్పాట్లు



కంద్రుమ్ పాఠశాలలో తయారుచేసిన ఆహ్వానపత్రికలతో విద్యార్థులు



కొయ్యూరులో ఉపాధ్యాయులకు సూచనలిస్తున్న కో-ఆర్డినేటర్ కూర్మారావు



రాజవొమ్మంగిలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎంపీడీవో యాదగిరీశ్వరరావు

డుంబ్రిగుడ/కొయ్యూరు/సీలేరు/మారేడుమిల్లి/రాజవొమ్మంగి: జిల్లా వ్యాప్తంగా పాఠశాలల్లో శనివారం నిర్వహించనున్న పేరెంట్స్–టీచర్స్ సమావేశానికి ముమ్మర ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలను ముస్తాబు చేశారు. కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను ఎంఈవోలు, ఎంపీడీవోలు తదితరులు పర్యవేక్షించారు. సమావేశం సజావుగా జరిగేలా సంబంధిత అధికారులు పాఠశాలల యాజమాన్య కమిటీలు, హెచ్‌ఎంలకు తగు సూచనలిచ్చారు. సమావేశానికి హాజరుకావాలని కోరుతూ విద్యార్థుల తల్లిదండ్రులకు ఆహ్వానపత్రికల పంపిణీ కార్యక్రమం పూర్తయింది. అన్ని పాఠశాలల్లో ఉదయం 9 గంటలకు సమావేశాలు ప్రారంభం కానున్నట్టు తెలిపారు. డుంబ్రిగుడలో కేజీబీవీ, జైపూర్ జంక్షన్‌లోని ఇంగ్లిష్ మీడియం పాఠశాలల్లో జరగనున్న కార్యక్రమాల ఏర్పాట్లను ఎంఈవో సుందరరావు పర్యవేక్షించారు. కొయ్యూరులో జరగనున్న కార్యక్రమాలను జిల్లా కో–ఆర్డినేటర్ కూర్మారావు పరిశీలించి, హెచ్‌ఎంలకు పలు సూచనలిచ్చారు.సీలేరులో జరుగుతున్న ఏర్పాట్లను హెచ్‌ఎం నాగభూషణం పర్యవేక్షించారు. మారేడుమిల్లిలో హెచ్‌ఎంలకు ఎంపీడీవో శ్రీనివాస విశ్వనాథ్ పలు సూచనలిచ్చారు. రాజవొమ్మంగిలోని గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం గోపాలకృష్ణ రాజ దినకర్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఏర్పాట్లను ఎంపీడీవో యాదగిరీశ్వరరావు పరిశీలించి, పలు సూచనలిచ్చారు.